క్లుప్తంగా

మట్టి టిప్పర్ల అడ్డగింత



రావివలస జంక్షన్ వద్ద టిప్పర్ డ్రైవర్లను నిలదీస్తున్న గ్రామస్తులు

సరుబుజ్జిలి: అధికారం పక్షం పేరు చెబితే మట్టి అడ్డగోలు దోపిడీకి అధికారులు కూడా అడ్డు చెప్పలేకపోతున్నారు. పాలవలస, పురుషోత్త పురం రెవెన్యూ పరిధి నుంచి అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్న టిప్పర్లను రావి వలస జంక్షన్ వద్ద ఆయా గ్రామస్తులు శని వారం అడ్డుకున్నారు. టిప్పర్లు భారీ లోడులతో పాటు అధికవేగంతో ప్రయాణించడం వలన తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, అను మతులు లేకుండా ఎలా రవాణా చేస్తున్నారని డ్రైవర్లను ప్రశ్నించారు. అనుమతులు లేకుండా రవాణా చేస్తే సహించేది లేదని ఆగ్రహించారు. ఇంత జరుగుతున్నా రెవెన్యూ, మైన్స్ అధికా రులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంలో ఆంతర్యమేమిటని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

నవోదయకు ఎంపిక



వివేక్

సరుబుజ్జిలి: వెన్నెలవలస జవహర్ నవోదయ విద్యా లయంలో 6వ తరగతిలో ప్రవేశానికి సెకెండ్ లిస్ట్‌లో రొట్టవలస కేరళ ఇంగ్లిష్ మీడియం స్కూల్ విద్యార్థి ఉరజాన వివేక్ ఎంపిక య్యారు. ఈ విషయాన్ని కరస్పాండెంట్ బెవర హరినారాయణ శనివారం తెలిపారు. విద్యార్థి స్వగ్రామం పురుషోత్తపురం. విద్యార్థిని అధ్యా పకులు, తల్లిదండ్రులు అభినందించారు.

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ రామారావు, నాయకులు

బూర్జ: మండలంలోని డొంకలపర్త గ్రామ సచి వాలయ ఆవరణలో చలివేంద్రాన్ని జెడ్పీటీసీ సభ్యుడు బెజ్జిపురపు రామారావు శనివారం ప్రారంభించారు. గ్రామస్తుల సహాయంతో మజ్జిగ పంపిణీ చేశారు. నాయకులు వి.మురళీ కృష్ణ, జె.కృష్ణమూర్తి, బెజ్జిపురపు స్వామినా యుడు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పాడి పశువులకు బీమా చేయించుకోవాలి



ట్యాగ్‌లు వేయడాన్ని పర్యవేక్షిస్తున్న రామ్మోహన్‌రావు

ఆమదాలవలస: పాడి పశువుకు బీమా చేసుకోవాలి పశుసంవర్ధకశాఖ డివిజన్ ఉపసం చాలకులు డాక్టర్ పి.రామ్మోహన్‌రావు అన్నారు. ప్రభుత్వ పాడిపశువులకు అందించే బీమా పథకాన్ని శనివారం ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధి ఒకటో వార్డు తిమ్మాపురం లో ప్రారంభించారు. పాడి పశువులకు ట్యాగ్‌లు వేసి బీమా మొత్తాలను వసూలు చేసే కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ బీమా అన్ని జాతుల పశువులకు వర్తిస్తుందన్నారు. స్థానిక సహాయ సంచాలకులు డాక్టర్ రోణంకి ఆనం దరావు, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నచ్చినవారికే ధాన్యం విక్రయ షెడ్యూల్

సరుబుజ్జిలి: పెద్దసవలాపురం రైతు సేవా కేం ద్రం గ్రామ అగ్రికల్చర్ అసిస్టెంట్ (వీఏఏ) గత కొద్దిరోజులుగా సెలువులో ఉండటంతో రైతులుకు సమాధానం చెప్పేవారేలేరని ఆమ దాలవలస వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బద్రి రామారావు శనివారం తెలిపారు. చాలామంది రైతులు ధాన్యం అమ్మేందుకు సం బంధించిన షెడ్యూల్ కోసం కాళ్లరిగేలా తిరు గున్నా పట్టించుకున్నవారే లేరన్నారు. రైతు నమోదు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు చాలా మంది రైతులకు జరగలేదన్నారు. ఇటీ వల కాలంలో ధాన్యం సేకరణ కోసం టార్గెట్లు వస్తే.. సెలువులో ఉన్న వీఏఏ వచ్చి ఆయనకు నచ్చినవారికి రహస్యంగా ధాన్యం అమ్మేం దుకు షెడ్యూల్ ఇవ్వడం ఎంతవరకు సమం జసమని ప్రశ్నించారు. దీనిపై అధికారులు దర్యాప్తు చేయాలని కోరారు. ఇదే విషయమై వ్యవసాధికారి బి.పద్మనాభం వద్ద ప్రస్తావించ గా.. సింధువాడ వీఏఏను ఇన్‌చార్జిగా నియ మించామన్నారు. కొత్తగా ధాన్యం టార్గెట్ అనుమతుల కోసం ఉన్నతాధికారులకు నివే దించామన్నారు.

భూగర్భ జలాలను సంరక్షించాలి

సారవకోట: భూగర్భ జలాలను సంరక్షిం చాలని ఎంపీడీఓ మోహన్‌కుమార్ సూచిం చారు. శనివారం మండల కేంద్రంలోని మం డల మహిళా సమాఖ్య కార్యాలయంలో జల దినోత్సవం నిర్వహించారు. నీటిని వృథా చేయవద్దని, వర్షాలు కురిసే సమయంలో వర దనీరు భూమిలోకి ఇంకేందుకు తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. తాగునీటి వనరుల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఏపీఓ శ్రీనివాస బాబా ఉన్నారు.

కష్టం గిరిజనులది.. ఫలితం దళారులది

- అధికశాతం గిరిజన కుటుంబాలు చీపురు పంటపైనే ఆధారం
- జీసీసీ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు నిర్మించాలని వినతి



సవర కుడ్డబలో చీపుర్లు తయారు చేస్తున్న మహిళలు

మెళియాపుట్టి: అమాయకులైన గిరిజనులను దళా రులు నిలువునా మోసం చేస్తున్నారు. గిరిజనులు అష్టకష్టాలు పడి కొండల్లో చీరు పంట సాగుచేస్తు న్నారు. దీనికి గిట్టుబాటు ధర లేకపోవడంతో కష్టం దళారుల పాలవుతోంది. మెళియాపుట్టి మండలం లోని మండలంలోని ఆంపురం, అనంతగిరి, దీన బంధుపురం, డేగల పోలూరు, సవర కుడ్డబ, గొల్లబంజీరు, రింపి, సవర ఆంజనేయ పురం, కేరా సింగి, గూడ, పెంగువాడ, సవర జాడుపల్లి, మర, చిన్న సున్నాపురం, నేలబొంతు తదితర గ్రామాల్లో సుమారు 130 ఎకరాల్లో 60 కుటుంబాలకు పైగా చీపుర్ల సాగు చేస్తున్నారు. ప్రస్తుతం కొన్ని ప్రాం తాల్లో పంట కోసి చీపుర్లు తయారు చేస్తున్నారు. తయారు చేసిన చీపుర్లు జీసీసీ కొనుగోలు చేయ కపోవడంతో దళారులకు అతితక్కువ ధరలకు విక్ర యిస్తున్నారు. జీసీసీ చైర్మన్లను ఏర్పాటుచేసి గిరిజన ఉత్పత్తులకు మద్దతు ధర పెంచి, కొనుగోలు చేయాల్సి ఉన్నప్పటికీ.. క్షేత్రస్థాయిలో అలా జర గడం లేదు.

కొండలు దిగి సంతల్లో విక్రయాలు

చీపురు పంట పండించి, కోసి, తయారు చేసి విక్రయం కోసం ఎదురుచూపులు తప్పడంలేదు. జీసీసీ అధికారులకు రాకపోవడంతో వారపు సం తల్లో, గ్రామాల్లో విక్రయిస్తున్నారు. కొనుగోలు కేం ద్రాలు ఏర్పాటు చేస్తే మరిన్ని గిరిజన ఉత్పత్తులు పండించడానికి ఆసక్తి చూపనున్నట్లు సవర కుడ్డబ గ్రామానికి చెందిన సవర శారద, సవర లక్ష్మీకాం తం, జన్ని పార్వతితోపాటు పలువురు గిరిజనులు చెబుతున్నారు.

కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి



మండలంలోనే గిరిజన గ్రామాలకు అందుబా టులో ఉండేలా గిరిజన ఉత్పత్తుల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి. అటువంటి వెసులుబాటు కల్పిస్తే మరిన్ని రకాల పంటలను పండిస్తాం. సం ప్రదాయ పద్ధతిలోనే అనేక రకాల పంటను పండి స్తున్నాం. మాకు నాణ్యమైన విత్తనాలు సరఫరా అయ్యేలా అధికారులు చర్యలు తీసుకుని గిరిజన ఉత్పత్తుల పెరుగుదలకు సహకరించాలి.

– జన్ని దాలయ్య, సవరకుడ్డబ, మెళియాపుట్టి మండలం

గతంలో మా వద్దకే వచ్చేవారు



కొన్నేళ్ల క్రితం మా గ్రామా లకు వచ్చి గిరిజన ఉత్ప త్తులు కొనుగోలు చేసే వారు. ప్రస్తుతం అలా జరగడంలేదు. దళారులకు రూ.30 నుంచి రూ.40లకు విక్రయిస్తున్నాం. మా కష్టాన్ని దళారులు సొమ్ము చేసుకుంటున్నారు. జీసీసీ అధికారులు మద్దతు ధరకు కొనుగోలు చేస్తే కష్టానికి తగిన ఫలితం దక్కుతుంది.

– సీయాకు నిర్మల, నేలబొంతు, మెళియాపుట్టి మండలం

కొండ చీపుర్లే జీవనాధారం..



కొండల్లో పండించిన చీపురు పుల్లలను గ్రామానికి తీసుకుస్తున్న మహిళలు

సారవకోట: కొండ చీపుర్లకు గిట్టుబాటు ధర లేక గిరిజన రైతులు కుదేలు అవుతున్నారు. సారవకోట, పాతపట్నం, కొత్తూరు, మెళియా పుట్టి, ఎల్.ఎన్.పేట, హిరమండలం మండలాల్లో కొండ ప్రాంతాల్లో గిరిజనులు కొండ చీపుర్లు సాగు చేస్తున్నారు. కొండల్లో పండించిన ఈ పం టను కిందకు తీసుకొచ్చి, వాటిని ఎండబెట్టి చీపుర్లుగా తయారుచేసి విక్రయిస్తున్నారు. ప్రస్తుతం చీపుర్లకు గిట్టుబాటు ధరలేక వాటిని గిరిజన రైతులు తమ వద్ద వాటిని భద్రపర్చలేక దళారులకు విక్రయించాల్సి పరిస్థితి. ప్రస్తుతం కేజీ చీరుపు పుల్లలు రూ.35 నుంచి రూ.40 వరకు వ్యాపారులు కొనుగోలు చేసుకుని వెళ్తున్నారు. ఒక కేజీ చీపురు పుల్లలతో సుమారు 3 కట్టలు తయారు చేసి వాటిని మార్కెట్లో ఒక్కొక్కటి రూ.60లకు విక్రయిస్తున్నారు. దీంతో గిరిజన రైతు తీవ్రంగా నష్ట పోతున్నారు. గిరిజనులు పండించిన పంట లను ఐటీడీఏ పరిధిలో ఉన్న జీసీసీల ద్వారా కొనుగోలు చేయలేడంలేదు. కొన్నేళ్ల క్రితం సారవకోట మండలంలో ఈ పంట సాగును గిరి జన గూడల్లో ఉన్న గిరిజన రైతులు సాగు చేసేవారు. ప్రస్తుతం చాలా ప్రాంతాల్లో చీపుర్ల సాగు పెరిగింది. దీనిపై ఐటీడీఏ అధికారులు స్పందించి ఒక్కో చీపురు కట్ట రూ.100లకు కొనుగోలు చేయాలని గిరిజన రైతులు కోరుతు న్నారు.

నరసన్నపేట, పాతపట్నం నియోజకవర్గాల్లో చీరు పంట (ఎకరాలు) వివరాలు ఇలా..

మండలం	చీపుర్ల సాగు
సారవకోట	118
పాతపట్నం	184
మెళియాపుట్టి	268
హిరమండలం	173
ఎల్.ఎన్.పేట	112

గిట్టుబాటు ధర కల్పించాలి



కొండ ప్రాంతాల్లో కొన్ని నెలల పాటు శ్రమంచి చీపురు సాగు చేస్తున్నాం. కొండ పైనే ఆరబెట్టి కింద తీసుకొస్తున్నాం. చీపురు పుల్లలు భద్రపర్చటానికి సరైన స్థలంలేదు. దళారులు అడిగినంతకు విక్రయిస్తున్నాం. ప్రభుత్వమే గిట్టుబాటు ధర కల్పించాలి.

– బొంతు నాగభూషణరావు, గిరిజన రైతు, రైవాడ, సారవకోట మండలం

పెండింగ్ బిల్లులు చెల్లించాలి



సమావేశంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు

నరసన్నపేట: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ ఆరంగి మురళీధర్ అధ్యక్షతన శనివారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. వం శధార పరిధిలోని కాలువల్లో సాగునీటి సరఫరాకు కేటగిరి–1, 2 కింద పలు పనులకు ప్రతిపాదించా మని, అనుమతులు రాగానే పనులు చేపడతామని ఏఈ సతీష్ తెలిపారు. ఈ పనులతోపాటు ఇప్పటి వరకు ఉన్న పెండింగ్ బిల్లులను చెల్లించాలని ఎం పీపీ, సభ్యులు కోరారు. దీనిపై ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి జోక్యం చేసుకొని పెండింగ్ బిల్లులు చెల్లించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికా రులకు సూచించారు. సత్యవరం రెవెన్యూ పరిధిలో భూములు సాగు చేస్తున్న రైతులకు పట్టాదార్ పుస్త కాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ సత్యనారాయణకు ఎంపీపీ కోరారు. దీనిపై ఇప్ప టికే జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లడం జరి గిందని తహసీల్దార్ తెలిపారు. దేవాది పరిధిలో ఉన్న నరసన్నపేట బోర్‌వెల్స్ విద్యుత్ చార్జీలు తమ పంచాయతీ ఖాతాలో జమ చేస్తున్నారని సర్పంచ్ మంతిన రాము ఆందోళన చెందారు. మాకివలసలో మంచినీటి ట్యాంక్ పనులు పూర్తయ్యాయని, వాటిని వినియోగంలోనికి తీసుకురావాలని సర్పం చ్ మోహనరావు కోరారు. జల్ జీవన్ పనులు కారణంగా నరసన్నపేటలో రోడ్లు తవ్వేసి వది లేశారని సభ్యులు ఆందోళన చెందారు. రానున్న ఖరీఫ్ సీజన్‌కు ఎరువులు ఇప్పటి నుంచే ప్రతిపా దనలు చేస్తే ఆయా రైతు సేవా కేంద్రాల్లో స్టాక్ వేస్తామని ఏఈ సునీత అన్నారు. జమ్ము పం చాయతీ పరిధిలోని నూతనంగా ఏర్పాటు చేసిన జగనన్న కాలనీ సమీపంలో శ్మశానానికి స్థలం కేటాయించాలని సర్పంచ్ వాన గోవిందరావు కోరారు. జెడ్పీటీసీ సభ్యురాలు చింతు అన్నపూర్ణ, ఎంపీడీఓ మధుసూదనరావు, ఎంపీటీసీలు, సర్పం చ్‌లు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో కూటమి విఫలం



మీసాల వెంకట రామకృష్ణ

హిరమండలం: ప్రజా సమస్యల పరి ష్కారంలో కూటమి ప్రభుత్వం వైఫల్యం చెందిందని వైఎస్సార్ సీపీ మండల కన్వీ నర్ మీసాల వెంకట రామకృష్ణ అన్నారు. రాష్ట్రంలో పాలన ఉం దా అని శనివారం ఓ ప్రకటనలో ప్రశ్నించారు. వంశధార నది చెంతనే ఉన్నా హిరమండలానికి తాగునీరు ఇవ్వలేని స్థితిలో కూటమి ప్రభుత్వం ఉందన్నారు. వేసవిలో తాగునీటికి ముందస్తు ప్రణాళిక వేయకపోవడం ఈ ప్రభుత్వానికే చెల్లిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో నీటి ఎద్దడి అన్నది లేకుండా చేసిన విషయాన్ని గుర్తు చేశారు. మహిళలు రహదారులపైకి వచ్చి నిర సన తెలిపే స్థాయికి వచ్చారంటే కూటమి పాలన ఎలా ఉందో అర్థమవుతోందన్నారు. తక్షణమే హిరమండలానికి తాగునీరు అందిం చాలని కోరారు.

నేడు వైఎస్సార్‌సీపీ సమావేశం

ఆమదాలవలస: ఆమదాలవలస మండలం, మున్సిపాలిటీలో గల వైఎస్సార్‌సీపీ నాయ కులు, కార్యకర్తలతో ఆదివారం సమావేశం నిర్వహించనున్నట్లు నియోజకవర్గ సమన్వ యకర్త చింతాడ రవికుమార్ శనివారం ఒక ప్రక టనలో తెలిపారు. మధ్యాహ్నం 3:30 గంటలకు ఆమదాలవలస పట్టణంలోని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ కార్యాలయంలో సమావేశం ఉం టుందన్నారు. ముఖ్య పార్టీ నాయకులు, ఎం పీపీ, జెడ్పీటీసీ సభ్యుడు, మున్సిపాలిటీలోని అన్ని వార్డుల ఇన్‌చార్జ్‌లు, ఎంపీటీసీలు, సర్పం చ్‌లు, పార్టీ కార్యవర్గ సభ్యులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

ఉపాధి పనుల్లో అవకతవకలు

- రూ.4,32,312 లక్షల రికవరీకి ఆదేశం



మాట్లాడుతున్న డ్వామా పీడీ సుధాకరరావు

కొత్తూరు: ఉపాధి పనుల్లో అవకతవకలకు పాల్ప డిన సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని డ్వామా పీడీ సుధాకరరావు హెచ్చరించారు. కొత్తూరులో ఉపాధి సామాజిక తనిఖీ ప్రజావేదికను ఎంపీడీఓ నీరజ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. మం డలంలోని 43 గ్రామ పంచాయతీల్లో 2023 ఏప్రిల్ 1 నుంచి 2024 మార్చి 31వ తేదీ వరకు చేపట్టిన 1,493 పనులకు సంబంధించి రూ.24,28,57,851 నిధులు ఖర్చు చేయడం జరిగిందని అధికారులు తెలిపారు. ఈ నిధులపై గ్రామాల్లో సామాజిక తని ఖీలు నిర్వహించినట్లు చెప్పారు. తనిఖీల్లో నమోదు చేసిన వివరాలను ప్రజావేదికలో చదివి వినిపిం చారు. పలు పంచాయతీల్లో తప్పుడు మస్తర్లు, కొలతలు నమోదు చేయడం, మొక్కలు నాటకుం డా నాటినట్లు నమోదు చేయడం, పలు రకాల పనులు చేయకపోవడంతో రూ.4,32,312 రికవరీ చేయాలని, మరికొందరికి రూ.25,600 అపరాధ రుసుం విధించినట్లు వెల్లడించారు. జిల్లా విజిలెన్స్ అధికారి స్వరూపారాణి, ఏపీఓ పి.రాధిక, ఏపీడీ శైలజ, హెచ్ఆర్ శ్రావణి, ఏపీఓ ప్రేమలత, ఎస్ఆర్పీ రామారావు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

పొందూరు రూరల్: మండలంలోని లోలుగు కేజీబీ వీలో ఆరో తరగతి, ఇంటర్‌మీడియట్‌లో ప్రవే శాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని కేజీబీవీ ప్రిన్సిపాల్ ఆర్.సౌమ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 11వ తేదీ వరకు దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరిస్తామన్నారు. బాలికలు, తల్లిదం డ్రుల ఆధార్ కార్డులు, రేషన్ కార్డుల జిరాక్సులు, ఐదో తరగతి స్టడీ సర్టిఫికెట్, కులం, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, బ్యాంకు అకౌంట్లు, పాస్ పోర్టు సైజ్ ఫొటోలు ఉండాలన్నారు. ఇంటర్ బైపీసీలో చేరేందుకు పదో తరగతి హాల్ టికెట్ తప్పనిసరిగా ఉండాలని సూచించారు.

పరామర్శ..



జెడ్పీటీసీ సభ్యుడు నాగేశ్వరరావును పరామర్శిస్తున్న చింతాడ రవికుమార్

సరుబుజ్జిలి: సరుబుజ్జిలి జెడ్పీటీసీ సభ్యుడు సురవ రపు నాగేశ్వరరావును కొత్తకోటలోని ఆయన స్వగృ హంలో ఆమదాలవలస నియోజకవర్గ పార్టీ ఇన్‌చా ర్జి చింతాడ రవికుమార్ శనివారం పరామర్శిం చారు. నాగేశ్వరరావు ఇటీవల హైదారాబాద్‌లో కం టికి సంబంధించిన శస్త్రచికిత్స చేసుకున్నారు. పరామర్శించిన వారిలో సరుబుజ్జిలి, బూర్జ మం డలాల పార్టీ అధ్యక్షులు బెవర మల్లేశ్వరరావు, ఖం డాపు గోవిందరావు, సర్పంచ్‌లు వండాన కృష్ణ, విశ్వేశ్వరరావు, తిరుపతిరావు, పార్టీ నాయకులు మూడడ్ల రమణ, నాగరాజు, జల్లు బలరాంనా యుడు, బద్రి రామారావు ఉన్నారు.

నివాళులు..



వెంకట కృష్ణారావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ధర్మాన కృష్ణదాస్, నాయకులు

సారవకోట: మండలంలోని చీడిపూడికి చెందిన రిటైర్డ్ ప్రిన్సిపాల్ (పాలిటెక్ని కల్) గేదెల వెంకట కృష్ణారావు ఇటీవల మృతి చెందారు. శనివారం చీడిపూడి గ్రామంలో సంతాప సభ నిర్వహించారు. వెంకట కృష్ణారావు చిత్రపటానికి వైఎ స్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ నివాళుల ర్పించారు. విద్యాభివృద్ధికి ఆయన చేసిన కృషిని కొనియాడారు. పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు వరుదు వంశీకృష్ణ, నాయకులు నక్క తులసీదాస్, చిన్నాల లక్ష్మీనారాయణ, నిక్కు రాజశేఖర్, ఆదినారాయణ తదితరులు ఉన్నారు.

వేసవి వచ్చినా చర్యలు శూన్యం

- తాగునీరు అందివ్వలేని కూటమి ప్రభుత్వం
- పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి



ఎల్.ఎన్.పేట: వేసవి కాలంలో తాగునీరు అందించ టంలో కూటమి ప్రభుత్వ పూర్తిగా వైఫల్యం చెందిం దని పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి శనివారం ఒక ప్రకటనలో ఆరోపించారు. వేసవి రాకముందే తాగునీటి ఎద్దడిని గుర్తించి తగిన చర్యలు చేపట్టాల్సిన కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా తాగునీటికి గ్రామీణులు అనేక ఇబ్బం దులు పడుతున్నారన్నారు. తాగునీటి ద్వారా వచ్చే వ్యాధులను గుర్తించి, వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు గ్రామీణ ప్రాంతాల్లో ఇంటి వద్దకే తాగునీరు అందించేందుకు జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా ఇంటింటికీ కుళాయిలను గత ప్రభు త్వంలో ఏర్పాటు చేశామని గుర్తుచేశారు. చంద్ర బాబు ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టిన తరువాత జల్ జీవన్ మిషన్ పథకం పూర్తిగా మూలకు చేర్చిం దన్నారు. పాతపట్నం నియోజకవర్గంలో ఇంటిం టికీ తాగునీరు అందించేందుకు రూ.62 కోట్లు ఖర్చుతో 360 పనులు పూర్తిచేసినట్లు గుర్తుచేశారు. 2,200 కుళాయిలు ఏర్పాటు చేయాల్సి ఉండగా.. ఎన్నికల ముందే 1,600 కుళాయిలు ఏర్పాటు చేశా రన్నారు. మిగిలిన పనులు పూర్తి చేయకుండా వది లేయటంతోపాటు ఇప్పటికే ఏర్పాటు చేసిన కుళా యిల ద్వారా కూడా చుక్కనీరు అందివ్వటం లేద న్నారు. నియోజకవర్గంలో నదులు, చెరువులు, కాలువలు మార్చిలోనే ఎండిపోయాయన్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. వైఎస్సార్ సుజల ధార పథకం ద్వారా నియోజకవర్గంలోని ఐదు మండ లాల్లో 337 గ్రామాలకు వంశధార జలాలు అందిం చేందుకు రూ.265 కోట్లను మాజీ సీఎం జగన్‌మో హన్‌రెడ్డి విడుదల చేశారని గుర్తుచేశారు. ఆ పనులు కూడా ఈ ప్రభుత్వం పూర్తి చేయకుండా వదిలేసిం దని ఆందోళన వ్యక్తం చేశారు.

చట్టాలపై అవగాహన



పొందూరు: మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి జ్యోత్స్న

పొందూరు: ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని పొందూరు కోర్టు జూని యర్ సివిల్ జడ్జి బి.జ్యోత్స్న అన్నారు. మండలం లోని మలకాం గ్రామంలో శనివారం మండల న్యాయ సేవా సంఘం ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. మైనర్లపై అకృత్యాలకు పాల్పడినా, వేధించినట్లు నేరం రుజువైతే పోక్సో చట్టం ప్రకారం శిక్షలు తప్పవని హెచ్చరించారు. మైనర్లు వాహనాలు నడపవద్దని, గంజాయి, మత్తుపదార్థాలకు యువత దూరంగా ఉండాల న్నారు. బాల్యవివాహాలు, వెట్టి చాకిరీ చట్టరీత్యా నేరమన్నారు. న్యాయవాదులు పాల్గొన్నారు.

నరసన్నపేట: విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని నరసన్నపేట జూనియర్ ప్రిన్సిపల్ జడ్జి సి.హెచ్.హరిప్రియ అన్నారు. స్థానిక ఎస్సీ బాలికోన్నత వసతి గృహంలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. మహిళల అక్రమ రవాణా, గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అప్రమత్తంగా ఉండా లన్నారు. ఏఎస్ఐ ఆసిరినాయుడు, మేట్రిన్ ప్రభావ తి, న్యాయవాదులు పాల్గొన్నారు.

సరుబుజ్జిలి: లైంగిక వేధింపుల పట్ల బాలికలు అప్రమత్తంగా వ్యవహరించాలని ఆమదాలవలస జూనియర్ సివిల్ జడ్జి ఎస్.మణి అన్నారు. మం డలంలోని వెన్నెలవలస వద్ద గల గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో జిల్లా న్యాయ సేవా. ధికారి ఆదేశాల మేరకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. లైంగిక వేధింపులు జరిగితే అధికా రులకు ధైర్యంగా తెలియజేయాలని, వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఆశ్రమ పాఠశాల హెచ్ఎం బిడ్డిక ఉమ, బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ఎర్త్ అవర్ పాటిద్దాం..



కొవ్వొత్తులను వెలిగించిన విద్యార్థులు

పాతపట్నం: విద్యుత్‌ను స్వచ్ఛందంగా నిలుపుదల చేసి ఎర్త్ అవర్‌ను పాటిద్దామని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం ఎస్.వైకుంఠరావు అన్నారు. పాఠశాలలో ఎర్త్ అవర్‌పై విద్యార్థులకు శనివారం అవగాహన కల్పించారు. ఎర్త్ అవర్ పాటించడం ద్వారా ఇందన వినియోగాన్ని, విద్యుత్ తయారీకి కావాల్సిన బొగ్గును, అణు ఇంద నాన్ని, నీటిని పొదుపు చేసినట్లు అవుతుందన్నారు. విద్యార్థులు తరగతి గదిలో విద్యుత్‌ను నలిపివేసి కొవ్వొత్తులను వెలిగించారు. అనంతరం పాతప ట్నంలోని పలు వీధుల్లో కరపత్రాలను పంపిణీ చేసి అవగాహన కల్పించారు. సైన్స్ ఉపాధ్యాయుడు రామారావు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

జాబ్ మేళాలో 67 మంది ఎంపిక

నరసన్నపేట: స్థానిక జ్ఞానజ్యోతి డిగ్రీ కళాశాలలో శనివారం నిర్వహించిన జాబ్ మేళాలో 67 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ కృష్ణా రావు తెలిపారు. ఫాక్స్‌కాన్ కంపెనీకి 23 మంది, బ్లూస్టార్‌కు 17 మంది, కాలిగెట్‌కి ముగ్గురు, డైకాన్‌కు 19 మంది ఎంపికయ్యారన్నారు. 130 మంది నిరుద్యోగులు హాజరయ్యారన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

హిరమండలం: మండల కేంద్రంలోని 11 కేవీ ఫీడర్ పరిధిలో కొత్త ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుతోపాటు నిర్వహణ పనులు ఆదివారం నిర్వహించనున్నారు. ఈ మేరకు ఈఈ శంకరరావు శనివారం ఒక ప్రకట నలో తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు హిరమండలం, పాతహిరమండ లం, నౌగూడ, సుభలయ ఆర్అండ్ఆర్ కాలనీలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుం దన్నారు.

టైలరింగ్‌లో శిక్షణ

ఆమదాలవలస: పట్టణంలోని ధర్మారావు కోట ర్స్‌లో గల అరుణోదయ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ, ఆదిలీల ఫౌండేషన్ న్యూఢిల్లీ వారి సౌజ న్యంతో మూడు నెలలపాటు టైలరింగ్‌లో శిక్షణ ఇవ్వనున్నారు. ఈ మేరకు సొసైటీ డైరెక్టర్ శామ్యూల్ అరుణ్‌కుమార్ శనివారం ఒక ప్రక టనలో తెలిపారు. ఆసక్తి గల మహిళలు సంస్థ వద్దకు వచ్చి, ఫోన్ నంబర్ 7989441734ను సంప్ర దించి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

కొల్లివలస కేజీబీవీలో..

బూర్జ: మండలంలోని కొల్లివలస కేజీబీవీలో ప్రవే శానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కె.గాయత్రి శనివారం ఒక ప్రకటనలో తెలియజే శారు. 6వ తరగతిలో 40, 7వ తరగతిలో 3, 8వ తరగతిలో 2, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం లో 40, ద్వితీయ సంవత్సరంలో 6 సీట్లు ఖాళీలు ఉన్నాయన్నారు. దరఖాస్తు మార్చి 22 నుంచి ఏప్రిల్ 11వ తేదీ వరకు చేసుకోవాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ, బీపీఎల్ బాలికలు మాత్రమే అర్హులన్నారు. ఎంపికైన వారికి ఫోన్ ద్వారా సమాచారం అందిస్తామన్నారు. పూర్తి వివరాలకు ఫోన్ 7075159996, 7075039990 నంబర్లను సం ప్రదించాలన్నారు.


నేటినుంచి పైడితల్లి అమ్మవారి జాతర



విద్యుత్ కాంతులతో అమ్మవారి ఆలయం

పొందూరు: మండల కేంద్రంలో పైడితల్లి అమ్మవారి 40వ జాతర మహోత్సవాలు ఆదివారం నుంచి ప్రారంభం కానున్నాయి. యాత్ర సందర్భం గా ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేసింది. మూడు రోజులపాటు నిర్వహించే ఈ జాతరకు ఉత్తరాంధ్ర తోపాటు, ఒరిశా నుంచి లక్షలాదిమంది భక్తులు అమ్మవారిని దర్శించుకుంటారు. ఆలయ కమిటీతో పాటు స్వచ్ఛంద సంస్థలు భక్తులకు తాగునీరు, మజ్జిగ పంపిణీకి సిద్ధం చేశారు. మూడో రోజు మంగ ళవారం భక్తులకు మాజీ సర్పంచ్ కాకర్ల పైడిలింగం కుటుంబం భోజన సదుపాయం కల్పించనుంది.

నీటి కుంటల నిర్మాణ పనులు ప్రారంభం



నీటికుంట నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గోవిందరావు

పాతపట్నం: పంట సంజీవినిలో భాగంగా నీటికుం ట నిర్మాణంపై రైతులు అవగాహన కలిగి ఉం డాలని పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవింద రావు అన్నారు. మండలంలోని కాగువాడలో నీటి కుంటల నిర్మాణ పనులను డ్వామా పీడీ బి.సుధా కర్‌తో కలిసి శనివారం ప్రారంభించారు. ఉపాధి హామి పథకంలో భాగంగా కుంటలు తీసుకోవాల ని, కుంటలో నీరు నిల్వ చేయడం ద్వారా చుట్టూ భూగర్భ జలాలు పెరుగుతాయన్నారు. ఎంపీడీఓ పి.చంద్రకుమారి, ఏపీఓ సురేష్, సర్పంచ్ నల్లి జగదీశ్వరరావు(రాజారావు), వెంకటరావు, ఎం.రా మారావు, పైల బాబ్జి, రామకృష్ణ, సన్యాసిరావు పాల్గొన్నారు.